ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్ల జాబితా సిద్ధం చేయాలి

కలెక్టర్ వీపీ గౌతమ్

మామిళ్లగూడెం, జనవరి 9 : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు తాజా ఓటరు జాబితాను సిద్ధం చేయాలని కలెక్టర్ వీపీ గౌతమ్ అధికారులకు సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధపై ఎలక్టోరోల్ అధికారులు, జిల్లా అధికారులు, కళాశాలల ప్రిన్సిపాళ్లతో నూతన కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పల్లా రాజేశ్వరరెడ్డి రాజీనామాతో ఖాళీ ఏర్పడ్డ వరంగల్ – ఖమ్మం – నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నిక చేపట్టాల్సి ఉందన్నారు. ఎన్నిక నిర్వహణకు తాజా ఓటరు జాబితా రూపకల్పనకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి షెడ్యూల్ విడుదల చేసినట్లు చెప్పారు. ఈ షెడ్యూల్ మేరకు 2023 డిసెంబర్ 30న పబ్లిక్ నోటీసు జారీ కాగా.. ఈ ఏడాది ఫిబ్రవరి 6 వరకు ఫారం–18 ద్వారా గ్రాడ్యుయేట్ల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 4 తుది ఓటరు ప్రచురణ ఉంటుందని చెప్పారు. 2023 నవంబర్ 1కి మూడేళ్ల ముందు గ్రాడ్యుయేషన్ లేదా తత్సమాన కోర్సు పూర్తి చేసిన వారు అర్హులని అన్నారు. ఫారం–18 దరఖాస్తును మాన్యువల్‌గా గానీ, www. ceotelangana. nic. in వెబ్‌సైట్ ద్వారా గానీ సమర్పించవచ్చునని తెలిపారు. నమోదు కోసం దరఖాస్తుతోపాటు గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత ధ్రువీకరణ పత్రాన్ని గెజిటెడ్ అధికారితో అటెస్టేషన్ చేయించాలని, ఫొటోగ్రాఫ్‌ను, ఎపిక్ కార్డ్ కాపీని జతచేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్ పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలి: కలెక్టర్

విద్యుత్ కనెక్షన్లు లేని గృహాలకు కనెక్షన్లు ఇచ్చేలా శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ వీపీ గౌతమ్ సూచించారు. గృహజ్యోతి, మిషన్ భగీరథ, గిరి వికాసం, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్ల విద్యుత్ కనెక్షన్లపై విద్యుత్ శాఖ అధికారులతో కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్రజాపాలన అభయహస్తం కింద దరఖాస్తుల స్వీకరించినట్లు తెలిపారు. బ్లాంక్ దరఖాస్తులపై సదరు దరఖాస్తుదారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

మిల్లర్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

పొరపాట్లు జరుగకుండా డాటా ఎంట్రీ చేయాలి

ఖమ్మం రూరల్, జనవరి 9: ఆరు గ్యారెంటీల దరఖాస్తుల డాటా నమోదు ఏ చిన్న పొరపాటు లేకుండా చేయాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో చేపడుతున్న డాటా ఎంట్రీ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఎన్ని దరఖాస్తులు నమోదు చేసింది, ఏమైనా సందేహాలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. రేషన్, ఆధార్ కార్డు నెంబర్లు జాగ్రత్తగా నమోదు చేయలన్నారు. దరఖాస్తుల డాటా ఎంట్రీ ఆపరేటర్లు సూచించిన ప్రదేశాల్లో మాత్రమే నమోదు చేయాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో రవిందర్‌రెడ్డి, ఏపీవో శ్రీదేవి తదితరులున్నారు.

ప్రజాపాలన ఆన్‌లైన్ నమోదు పరిశీలన

కొణిజర్ల, జనవరి 9 : 'ప్రజాపాలన'లో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను తనికెళ్ల విజయ ఇంజినీరింగ్ కళాశాలలో ఆన్‌లైన్‌లో డేటా ఎంట్రీను చేస్తున్నారు. ఈ ఆన్‌లైన్ ప్రక్రియను అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్, ట్రైనీకలెక్టర్ మయాంక్‌సింగ్ మంగళవారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ డాటా ఎంట్రీని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఎంపీడీవో మహాలక్ష్మి, తహసీల్దార్ తాఫీజ్‌హుస్సేన్ పాల్గొన్నారు.

సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

మామిళ్లగూడెం, జనవరి 9 : జిల్లాలో సీఎంఆర్ రైస్ డెలివరీ ఈ నెల 25వ తేదీలోపు పూర్తి చేయాలని ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నూతన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో రైస్ మిల్లర్లు, అధికారులతో ఖరీఫ్ 2022–23 సీజన్‌కు సంబంధించి సీఎంఆర్ రైస్ డెలివరీపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైస్ మిల్లర్లు ఎఫ్‌సీఐకి 182790 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్ డెలివరీ చేయాల్సి ఉందన్నారు. ఇప్పటివరకు 171754.900 మెట్రిక్ టన్నులు అందించగా.. ఇంకా 11035.122 మెట్రిక్ టన్నులు అందజేయాల్సి ఉందన్నారు. బాకీ ఉన్న బియ్యాన్ని జనవరి 25వ తేదీలోగా ఎఫ్‌సీఐకి డెలివరీ చేయాలని ఆదేశించారు. ఎఫ్‌సీఐకి మనమే సీఎంఆర్ కోటా తీసుకొని, ఆ లక్ష్యాన్ని సాధించకపోతే ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. లక్ష్యం చేరుకోకపోతే వచ్చే సంవత్సర కేటాయింపు తగ్గుతుందన్నారు. సీఎంఆర్ రైస్ డెలివరీపై లక్ష్యాన్ని చేరుకోని మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారిణి శ్రీలత, ఎఫ్‌సీఐ డివిజనల్ మేనేజర్ రంగప్రసాద్ నాయక్, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మ రాజేశ్వరరావు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

మరణానంతరం మమత కాలేజీకి దేహం

అగ్రిమెంట్ పత్రాలను అందించిన జీవన ప్రియ

మమత మెడికల్ కళాశాలకు అగ్రిమెంట్ పత్రాలు అందజేస్తున్న జీవన ప్రియ

వైరా టౌన్, జనవరి 9: తన మరణానంతరం తన దేహాన్ని ఖమ్మంలోని మమత మెడికల్ కళాశాలకు అప్పగించాలని నవ జీవన ప్రియ(దొంతు ప్రియాంక) కోరారు. ఈ మేరకు తాను రాసిన అగ్రిమెంట్‌ను మంగళవారం కళాశాల బాధ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఖమ్మంలోని మమత వైద్య కళాశాల వద్ద ఆమె మాట్లాడుతూ.. సీపీఎం, ఐద్వా నాయకులైన తన తల్లిదండ్రులు మెరుగు సత్యనారాయణ, మెరుగు రమణ దంపతుల కుమార్తెనైన తాను తన మరణానంతరం తన దేహాన్ని మమత వైద్య కళాశాలకు దానంగా ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ప్రియను మమత మెడికల్ కాలేజీ వైద్యులు ప్రత్యేకంగా అభినందించారు. నాయకులు గుడిమెట్ల రజిత, డాక్టర్ ఉదయ్, డాక్టర్ కల్పన, ఎడ్వర్ పాల్గొన్నారు.

పాపులర్ వైశ్య ఉమెన్‌గా 'రాయల ఈశ్వరి'

అవార్డు అందుకుంటున్న రాయల ఈశ్వరి

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 9: మోస్ట్ పాపులర్ వైశ్య ఉమెన్, ఎడ్యుకేషనలిస్ట్ ఆఫ్ ది ఇయర్‌గా ఖమ్మం నగరానికి చెందిన రాయల ఈశ్వరి ఎంపికయ్యారు. హైదరాబాద్ జేఆర్‌సీ కన్వెన్షన్ హాల్లో మంగళవారం కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, సీతక్క కలిసి ఆమెకు రెండు అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. సంకల్పం, పట్టుదల ఉంటే ఎంతటి ఘన కీర్తినైనా సాధించవచ్చునని అన్నారు. రాయల ఈశ్వరి మెడికల్ అకాడమీ కో డైరెక్టర్‌గా సేవలందిస్తూ ఏటా అనేకమంది విద్యార్థులు మెడికల్ సీట్లు పొందేలా కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతకు ఖమ్మానికి చెందిన పలువురు నాయకులు, విద్యావేత్తలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ హీరో సుమన్, జ్యూరీ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కందాళ జన్మదిన వేడుకలు

తెలంగాణ భవన్‌లో కందాళతోపాటు కేక్ కట్ చేస్తున్న ఎంపీలు నామా, వద్దిరాజు మాజీ ఎమ్మెల్యే సండ్ర, నాయకులు

కూసుమంచి, జనవరి 9: పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మంగళవారం ఘనంగా జరిగాయి. ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, పాలేరు నియోజకవర్గ నాయకులు కేక్ కట్ చేసి కందాళకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాలుగు మండలాల అధ్యక్షులు బెల్లం వేణు, వేముల వీరయ్య, ఉన్నం బ్రహ్మయ్య, పాషబోయిన వీరన్న, నాయకులు చావా వేణు, గుడా సంజీవరెడ్డి, అక్కినపల్లి వెంకన్న, ఆసీఫ్ పాషా, రామచంద్రు నాయక్, దేవేందర్‌రెడ్డి, గోపి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను పరిశీలించిన ఆర్‌జేడీ

బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఆర్‌జేడీ

కల్లూరు, తల్లాడ, పెనుబల్లి, జనవరి 9 : కల్లూరు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, చండ్రుపట్ల ప్రాథమిక పాఠశాలల, తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వీ.ఎం.బంజర ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వరంగల్ ఆర్‌జేడీ సత్యనారాయణరెడ్డి, స్టేట్ రిసోర్స్ కోఆర్డినేటర్ పి.ప్రభాకర్‌రెడ్డి మంగళవారం సందర్శించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి తరగతుల వారీగా విద్యార్థుల ప్రగతి సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. పదోతరగతి తరగతి విద్యార్థులు సమయం వృధా చేయకుండా కష్టపడి చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కల్లూరు పాఠశాల హెచ్ఎం పద్మ, తల్లాడ ఎంఈవో ఎన్.దామోదరప్రసాద్, హెచ్ఎం పీ.ప్రసూన, పెనుబల్లి మండల నోడల్ అధికారి కే.మోహన్‌రావు, హెచ్ఎం ఎస్.సత్యనారాయణ, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

సాయిస్ఫూర్తి విద్యార్థికి బంగారు పతకం

సత్తుపల్లి రూరల్, జనవరి 9 : గంగారం సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థి నరిశెట్టి సాయికుమార్‌కు బంగారుపతకం లభించింది. యూనివర్సిటీ అప్లిలియేటెడ్ కళాశాలలన్నింటిలోనూ 2022–23 బ్యాచ్‌కు గోల్డ్‌మెడల్(బంగారుపతకం) సాధించాడు. ఇతనిని కళాశాల చైర్మన్ బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్ చెన్నుపాటి విజయ్‌కుమార్, ఇంజనీరింగ్ విభాగాధిపతి భాస్కర్ ముత్యాలు, ప్రిన్సిపాల్ ఊటుకూరి శేషారత్నకుమారి తదితరులు అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

I, **KOLLU GAURI** (OLD NAME) W/O. **KOLLU PRASADA RAO**, R/O. H NO 3-1-34/1, Seetharampuram Village, Kondapuram post, Khammam Rural Mandal, Khammam District, Telangana - 507170, Hereby changed my name as **KOLLU GOURI** (NEW NAME) W/O.KOLLU PRASADA RAO, HENCEFORTH, I SHALL BE CALLED AS **KOLLU GOURI** W/o. **KOLLU PRASADA RAO** for all purposes.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

గుణాత్మక విద్య అందించడమే తొలిమెట్టు లక్ష్యం

మధిరరూరల్, జనవరి 9: గుణాత్మక విద్య అందించడమే తొలిమెట్టు ప్రధాన లక్ష్యమని మండల నోడల్ అధికారి మువ్వా వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని ఆత్కూరు ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్ఎం చెరుపల్లి శ్రీహరి అధ్యక్షతన జరిగిన మాటూరు కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులందరికీ చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రియలు చేయగలడమే తొలిమెట్టు ప్రధాన లక్ష్యమన్నారు. ఉపాధ్యాయులు డీ కవిత, జీ కేశవులు, ఎఫ్ఎల్ఎన్ రిసోర్సు పర్సన్ ఎండీ జమీర్, అసిస్టెంట్ సెక్రటరీ సంగు కృష్ణాంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

హైదరాబాద్ తరలివెళ్లిన బీఆర్ఎస్ నాయకులు

సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు, జనవరి 9 : హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మంగళవారం జరిగిన ఖమ్మం జిల్లా పార్లమెంటరీ సన్నాహక సమావేశానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరయ్యారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సారథ్యంలో జరిగిన ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే సండ్రతో పాటు నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. పెనుబల్లి మండల నాయకులు కనగాల వెంకట్రావు, ఎంపీపీ లక్కినేని అలైఖ్య, జడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రసాద్, నాయకులు మందడపు అశోక్‌కుమార్, దొడ్డపునేని రవి, కోమటి ప్రసాద్, చెక్కిలాల లక్ష్మణరావు, లగడపాటి శ్రీను, వంగా గిరిజాపతి, పలువురు పాల్గొన్నారు.

వైరాటౌన్, జనవరి 9 : వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ ఆధ్వర్యంలో తరలివెళ్లారు. వైరా కౌన్సిలర్లు మాదినేని సునీత ప్రసాద్, దారెల్లి పవిత్రకుమారి మాజీమంత్రి కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

సమావేశానికి హాజరైన సండ్రతో వేంసూరు మండల నాయకులు

కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవాడికి అందాలి

కూసుమంచి, జనవరి 9: కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రతీ పేదవానికి అందాలని కేంద్ర ప్రభుత్వ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సీఎంవో పూర్ణిమ అన్నారు. మంగళవారం మండలంలోని ముత్యాలగూడెంలో జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా జరిగిన గ్రామ సభలో పూర్ణిమ మాట్లాడుతూ కేంద్రం అందజేసే పథకాల్లో పేదలకు సక్రమంగా అమలు అయ్యే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, స్టేట్ ప్రోగ్రాం అధికారి లక్ష్మణ్, డీఎంహెచ్‌వో డాక్టర్ మాలతి, డైరెక్టర్ ప్రభాశ్రీ, రవిప్రసాద్, ప్రియాంకసింగ్, వైద్యాధికారులు నిలోహన, బొల్లి కొండ శ్రీనివాస్, ఎంపీడీవో రమాదేవి, ఏవో వాణి, బ్యాంకర్లు, ఈజీఎస్ అధికారులు పాల్గొన్నారు.

కూసుమంచి: ముత్యాలగూడెంలో రైతులకు డ్రోన్ విధానంలో మందుల పిచికారీ గురించి వివరిస్తున్న అధికారులు

ముదిగొండలో..

ముదిగొండ, జనవరి 9: మండలంలోని ఖానాపురంలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికాసిత్ భారత్ సంకల్ప వైద్యశిబిరాన్ని కేంద్ర బృందం మంగళవారం పరిశీలించింది. ప్రతి గ్రామంలో నిర్వహించే శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టీబీ వ్యాధిగ్రస్తులకు కేంద్ర ప్రభుత్వం నెలకు రూ. 500 చొప్పున ఆరు నెలలకు రూ.మూడువేలు అందజేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేంద్ర ప్రతినిధులు డాక్టర్ పూర్ణిమ, రాష్ట్ర వైద్య అధికారి లక్ష్మణ్, డీఎంహెచ్‌వో డాక్టర్ మాలతి, ప్రోగ్రాం అధికారి సుబ్బారావు, డీపీవో నీలోహన, మండల వైద్యాధికారి అరుణాదేవి, సిబ్బంది సరోజణి, రాణి, వసంత పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా అశోక్‌రెడ్డి

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 9: ప్రైవేటు పాఠశాలల ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఖమ్మం నగరానికి చెందిన బ్లూమింగ్ మైండ్స్ పాఠశాల అధినేత పైడిమర్ల అశోక్‌రెడ్డి మంగళవారం ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ప్రైవేటు పాఠశాలల జిల్లా కమిటీ సమావేశంలో ప్రైవేటు సంస్థల యాజమాన్యాల బాధ్యులు అశోక్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డిని పలువురు ప్రజాప్రతినిధులు, పాఠశాలల యాజమాన్యాల అధినేతలు, జిల్లా కమిటీ బాధ్యులు అభినందించారు. కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల కరస్పాండెంట్లు, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పైడిమర్ల అశోక్‌రెడ్డి

ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించిన కిష్టారం ఓసీ

మాట్లాడుతున్న కిష్టారం పీవో నర్సింహారావు

సత్తుపల్లి, జనవరి 9 : కిష్టారం ఓసీలో 2023–24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 20 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సోమవారం నాటికే అంటే 83 రోజుల ముందుగానే కిష్టారం ఓసీ ఉద్యోగులు లక్ష్యాన్ని అధిగమించారని కిష్టారం ఓసీ పీవో ఎంవి.నర్సింహారావు మంగళవారం తెలిపారు. కిష్టారం గని ఉద్యోగులతో ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం 20 లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించడానికి సలహాలు, సూచనలు అందించిన కొత్తగూడెం ఏరియా జీఎం షాలెం రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఇంజినీర్ గోపి కిశోర్, గుర్తింపు యూనియన్ ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ కిశోర్, ఐఎన్‌టీయూసీ పిట్ సెక్రటరీ బాలాజీ, వెల్ఫేర్ ఆఫీసర్ సందీప్, ఉద్యోగులు పాల్గొన్నారు.

సుఖవ్యాధులు, క్షయపై అవగాహన

కొణిజర్ల, జనవరి 9 : గ్రామంలో అన్ని రకాల వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, 18 ఏళ్లు పైబడిన ప్రతిఒక్కరూ ప్రతి ఆరు నెలలకొకసారి ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ఐవీ రక్త పరీక్షలు చేయించుకోవాలని డీఆర్‌పీ శివయ్య అన్నారు. పెద్దమునగాల గ్రామంలో హెచ్ఐవీ/ఎయిడ్స్, సుఖవ్యాధులు, క్షయవ్యాధులపై మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సర్పంచ్ పరికపల్లి శ్రీను, సెక్రటరీ రాము, అంగన్‌వాడీ టీచర్లు మణి, శిరోమణి పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

వైరాటౌన్, జనవరి 9 : వైరా మున్సిపాలిటీ పరిధిలో సత్రం బజార్ నందు రేచర్ల బ్రదర్స్ శ్రీకాంత్ అండ్ వెంకటేశ్ సత్రం బజార్ యూత్ వారి ఆధ్వర్యంలో శ్రీ నికేతన్ పాఠశాలలో జరుగుతున్న క్రికెట్ పోటీలను వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ ముఖ్య అతిథిగా హాజరై మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

వైరారూరల్, జనవరి 9 : వైరా మండలం రెబ్బవరం ఉన్నత పాఠశాలలో పనిచేసి పదోన్నతిపై బదిలి అయి వెళుతున్న హెచ్ఎం శివనారాయణ, ఉపాధ్యాయులు పద్మ, జబీన్, క్రిష్ణారావు, హేమమాలిని, క్రిష్ణనాయక్‌కు మంగళవారం సన్మానం చేశారు. కొల్లి రామారావు దంపతులు, హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేమన పద్య పోటీల్లో టాలెంట్ విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లి టౌన్, జనవరి 9 : వేమన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేమన జయంతి సందర్భంగా నిర్వహించిన వేమన పద్య పఠన పోటీల్లో పట్టణంలోని టాలెంట్ స్కూల్ విద్యార్థి కొట్టే మౌనిషా ప్రథమ బహుమతి, చిన్నంశెట్టి లాస్య ద్వితీయ బహుమతి, మహ్మద్ సానియా తృతీయ బహుమతి సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు తెలిపారు. మరికొందరు కన్సోలేషన్ బహుమతులు సాధించారు. వీరికి నిర్వాహకులు మెడల్స్, బుక్స్ ప్రశంసాపత్రాలు అందజేశారు. విజేతలకు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మధుసూదన్‌రాజు బహుమతుల ప్రదానం చేశారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ పులి అరుణ, ఉపాధ్యాయులు శంకర్, భవాని, గంగాదేవి అభినందించారు.

ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు వినతి

సత్తుపల్లి టౌన్, జనవరి 9 : ఏడు నెలలుగా వేతనాలు రావడంలేదని వెంటనే వేతనాలు అందించాలని కోరుతూ ప్రభుత్వ ఆసుపత్రి శానిటేషన్ సిబ్బంది ఆసుపత్రి సూపరింటెండెంట్ కె.వెంకటేశ్వర్లుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి జీతాలు వచ్చేలా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని ఇప్పటికే ఎమ్మెల్యే రాగమయి దృష్టికి కూడా తీసుకువెళ్లినట్లు కార్మికులు తెలిపారు.

క్రైస్తవులకు శ్మశానవాటికలు ఏర్పాటు చేయాలి

వైరారూరల్, జనవరి 9 : గరికపాడు గ్రామంలోని దేవుని సంఘ ప్రార్థనా మందిరంలో మంగళవారం వైరా పాస్టర్స్ ఇవాంజెలిస్ట్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు బి.స్టీవెన్‌సన్ మాట్లాడుతూ నియోజకవర్గంలో క్రైస్తవులకు శ్మశానవాటికలు నిర్మించాలని కోరారు. సమావేశంలో పాస్టర్స్ కమిటీ పెద్దలు యెహోషువ, అజరయ్య, సుధాకర్, కొర్నేలి, విజయరాజు, యేమెజ్కెల్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మొదలైన డాల్వా పంటలు

పెనుబల్లి, జనవరి 9 : ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ పూర్తికావడంతో రైతులు డ్వాల్వా పంట వేసేందుకు చూస్తున్నారు. ప్రభుత్వం ఎన్నెస్పీ కింద పంటలను వేయవద్దని సూచించడంతో రైతులు బోరు బావుల కింద పంటల సాగు చేపడుతున్నారు. ఈ సీజన్‌లోనైనా పంటలు సమృద్ధిగా పండి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరుతున్నారు.

అంబేద్కర్ కమ్యునిటీహాల్ పనులు పరిశీలన

తల్లాడ, జనవరి 9 : తల్లాడలో వాలీబాల్ కోర్టు పక్కన నిర్మిస్తున్న అంబేద్కర్ కమ్యునిటీహాల్ పనులను అంబేద్కర్ కమ్యునిటీహాల్ సాధన కమిటీ అధ్యక్షుడు మోదుగు ఆశీర్వాదం మంగళవారం సభ్యులతో కలిసి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ సాధన కమిటీ సభ్యులు మేడి బసవయ్య, నారపోగు ప్రసాద్, బోనాసి శ్రీనివాసరావు, కాంపాటి రవి, ఇస్పేపల్లి వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగ పోరాట యోధుడికి నివాళి

వైరాటౌన్, జనవరి 9 : భూ పంపిణీ జాతీయ స్థాయిలో రాజకీయ ఏజెండాగా మార్చిన చరిత్ర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొంతు రాంబాబు అన్నారు. గండగలపాడులో సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు కాజా రాధాకృష్ణమూర్తి వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు సుంకర సుధాకర్, మచ్చా మణి, మల్లెంపాటి రామారావు, నారాయణ, రామయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరిలో రాష్ట్ర విద్య, వైజ్ఞానిక మహాసభలు

ఏన్కూరు, జనవరి 9 : ఫిబ్రవరి11,12 తేదీల్లో ఖమ్మం జిల్లాలో రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభలు జరుగుతాయని టీపీటీఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గరిక శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.అప్పయ్య, కె.ఫ్రాన్సిస్, మండల నాయకులు ఎం.బాల్‌సింగ్, పి.నాగేశ్వరరావు, సిహెచ్.నాగేశ్వరరావు పాల్గొన్నారు. తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ డైరీ, క్యాలెండర్‌ను ఏన్కూరు మండల విద్యావనరుల కేంద్రం నందు ఎంఈవో డి.జయరావు ఆవిష్కరించారు.

తోపుడుబండి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వితరణ

కల్లూరు, జనవరి 9 : తోపుడుబండి ఫౌండేషన్ అధినేత సాధిక్‌అలీ ఆధ్వర్యంలో పట్టణంలోని బ